GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్ : గురువారం- డిసెంబర్ 14-2023 పేజీలు : 3

## కిషన్ రెడ్డికి ఫోన్ చేసిన రేవంత్ రెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 13,హైదరాబాద్ :**



కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం ఫోన్ చేశారు. తెలంగాణకు రావాల్సిన నిధులు, ఇతర అంశాలపై పరస్పర సహకారం ఉండాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కోరారు. త్వరలో కేంద్ర ప్రభుత్వ ముఖ్యులతో సమావేశం ఏర్పాటు చేయాలని కిషన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఇదిలా ఉండగా బుధవారం ధరణిపై ముఖ్యమంత్రి రేవంత్ సమీక్ష నిర్వహించారు. ధరణి లోటుపాట్లపై వారం, పదిరోజులలో నివేదిక అందించాలని సీసీఎల్ కమిషనర్ నవీన్ మిట్టల్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల వివరాలను నివేదికలో పొందుపరచాలన్నారు. ధరణి యాప్ భద్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధరణి లావాదేవీలపై వస్తున్న విమర్శలకు డేటా రూపంలో వివరణ ఇవ్వాలని అధికారులకు సూచించారు.


# లోక్ సభలో అగంతకులు

**-బిజెపి ఎంపి పాస్‌తోనే పార్లమెంటులోకి**

**టియర్ గ్యాస్ తో అలజడి**

**-ఉలిక్కిపడ్డ ఎంపీలు**

**టీ మీడియా, డిసెంబర్ 13, న్యూఢిల్లీ :** పార్లమెంట్ లో భద్రతా వైఫల్యం తీవ్ర కలకలం సృష్టించింది. లోక్‌సభ విజిటర్ గ్యాలరీలో కూర్చున్న ఇద్దరు వ్యక్తులు ఉన్నట్లుండి సభలోకి వచ్చారు. అందులో ఒకరు స్పీకర్ పోడియంవైపు దూసుకెళ్లారు. దీంతో ఒక్కసారిగా సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. హఠాత్తుగా జరిగిన ఘటనతో ఎంపీలు ఉలిక్కిపడ్డారు. కొందరు భయంతో బయటకు పరుగులు పెట్టారు. అప్రమత్తమైన భద్రత సిబ్బంది ఇద్దరు అగంతకులను అదుపులోకి తీసున్నారు. బిజెపి మైసూర్ ఎంపి ప్రతాప్‌సిన్హా ఆగంతకుల్లో ఒకరికి 'సాగర్ శర్మ' పేరుతో విజిటర్స్ పాస్ జారీ చేసినట్లు సమాచారం. వారి వద్ద నుంచి టియర్ గ్యాస్ సెల్స్ ను భద్రతా సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. జీరో అవర్ లో బీజేపీ ఎంపీ ఖగేన్ ముర్ము మాట్లాడుతున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఘటన అనంతరం స్పీకర్ సభను వాయిదా వేశారు. అయితే, గందరగోళం తొలగిన కొద్దిసేపటికే లోక్ సభ మళ్లీ పున: ప్రారంభమైంది. ఇదిలాఉంటే.. 22ఏళ్ల క్రితం సరిగ్గా ఇదేరోజున పార్లమెంట్ పై ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. మళ్లీ ఇదే రోజున ఇలాంటి ఘటన చోటుచేసుకోవటం తీవ్ర కలకలం రేపింది. లోక్ సభలో శీతాకాల సమావేశాలు కొనసాగుతున్నాయి. లోక్ సభలో కార్యకలాపాలు జరుగుతున్న సమయంలో భద్రతా ఏర్పాట్లను ఉల్లంఘిస్తూ ఇద్దరు వ్యక్తులు సందర్శకుల గ్యాలరీ నుంచి దూకారు. వారు టియర్ గ్యాస్ ఉపయోగించడంతో సభలో పొగ కమ్ముకుంది. ఇద్దరులో ఒక వ్యక్తి స్పీకర్ పోడియం వైపుకు దూసుకెళ్లే ప్రయత్నం చేయడంతో మరింత గందరగోళ వాతావరణం నెలకొంది. అప్రమత్తమైన భద్రతా సిబ్బంది వారిని అదుపులోకి తీసుకున్నారు. గ్యాలరీ నుంచి దూకి టియర్ గ్యాస్ వదిలిన ఇద్దరిలో ఒకరు మహిళకూడా ఉన్నారు. వ్యక్తి పేరు అమోల్ షిండే, మహిళ పేరు నీలంగా భద్రతా సిబ్బంది గుర్తించారు. పోలీస్ సిబ్బంది వీరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. ఈ ఘటనపై ఎంపీలు మాట్లాడుతూ.. ఇద్దరు వ్యక్తులు గ్యాలరీ నుంచి పసుపు రంగు గ్యాస్ ను వదిలారని అన్నారు. వెంటనే కొందరు ఎంపీలు వారిని పట్టుకొని భద్రతా సిబ్బందికి అప్పగించినట్లు తెలిపారు. లోక్ సభ ప్రతిపక్ష నేత అధిర్ రంజన్ చౌదరి మాట్లాడుతూ.. ఇది కచ్చితంగా భద్రతా వైఫల్యమేనని అన్నారు. లోక్ సభలో గందరగోళంపై స్పీకర్ స్పందించారు.. ఆగంతకులను అరెస్ట్ చేశారని, పూర్తి స్థాయి దర్యాప్తు తరువాత దీనిపై వివరాలు వెల్లడిస్తానని చెప్పారు. విపక్ష ఎంపీలు మాత్రం భద్రతా



వ్యవసస్థ పై సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. లోక్ సభలో జరిగిన గందరగోళం పై తన కార్యాలయంలో అన్ని పార్టీల నేతలతో మాట్లాడతానని స్పీకర్ చెప్పారు.

బిజెపి **ఎంపి పాస్‌తోనే పార్లమెంటులోకి**

పార్లమెంటులోకి చొరబడిన ఇద్దరు ఆగంతకులను భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. అయితే బిజెపి మైసూర్ ఎంపి ప్రతాప్‌సిన్హా ఆగంతకుల్లో ఒకరికి 'సాగర్ శర్మ' పేరుతో విజిటర్స్ పాస్ జారీ చేసినట్లు సమాచారం. బుధవారం సమావేశం జరుగుతుండగా సందర్శకుల గ్యాలరీ నుండి ఇద్దరు వ్యక్తులు లోక్‌సభ చాంబర్ వైపు దూసుకువచ్చిన సంగతి తెలిసిందే. అప్రమత్తమైన

మిగతా 3 లో



## టీటీడీకి షాక్ ఇచ్చిన ఏపీ హైకోర్టు..

**నిధుల మళ్లింపుపై అభ్యంతరం**

**టీ మీడియా, డిసెంబర్ 13, తిరుమల :**

ఏపీ హైకోర్టు తిరుమల తిరుమతి దేవస్థానానికి షాక్ ఇచ్చింది. ఆలయానికి వస్తున్న నిధుల నుంచి తిరుపతి మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్‌కు బదిలీ చేయడాన్ని తప్పుపట్టింది. టీటీడీ బోర్డు కు వస్తున్న నిధుల్లో ఒక శాతం తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌కు కేటాయిస్తామని ప్రకటించి అందులో భాగంగా వంద కోట్ల రూపాయలను మున్సిపల్ కార్పొరేషన్‌కు పారిశుద్ధ్య పనులకు మళ్లించింది. ఈ చర్య సబబు కాదని పేర్కొంటూ బీజేపీ నాయకుడు భానుప్రకాశ్‌రెడ్డి ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. బుధవారం కోర్టులో పిటిషన్ కేసు విచారణకు రాగా ఆలయ నిధులు మళ్లించడం దేవాదాయ చట్టం సెక్షన్ 111కు విరుద్ధమని స్పష్టం చేసింది. సంబంధిత కాంట్రాక్టర్లకు సొమ్ము విడుదల చేయొద్దని, టెండర్ ప్రక్రియ కొనసాగించుకోవచ్చని కోర్టు మధ్యంతర ఉత్తర్వుల్లో పేర్కొంది. రెండు వారాల్లోగా టీటీడీ, తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కౌంటర్ పిటిషన్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

**ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**టీ మీడియా, డిసెంబర్ 13, కందుకూరు**



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, బీఆర్ఎస్ మండల మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎంపీటీసీ తాండ్ర ఇందిరమ్మ దేవేందర్, తదితరులు ఎమ్మెల్యేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. త్వరలో జరుగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను చాలెంజ్‌గా తీసుకొని ఇప్పటి నుంచి కష్టపడి పని చేయాలని కోరారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీల మాటలను ప్రజలు నమ్మవద్దని తెలిపారు . ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తన విజయం కోసం పని చేసిన వారి సేవలను గుర్తు పెట్టుకుంటానని తెలిపారు. నిరంతరం ప్రజల కోసం పని చేస్తానని, బీఆర్ఎస్ శ్రేణులకు అందుబాటులో ఉంటానని అన్నారు. కార్యక్రమంలో అగర్మియగూడ సర్పంచ్ ఈర్లపల్లి భూపాల్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



# నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూపులు



**-సీఎం రేవంత్ ని ప్రసన్నం చేసుకునే పని లో లీడర్లు**

**టీ మీడియా, డిసెంబర్ 13, హైదరాబాద్ :**

రాష్ట్రంలో కొత్త సర్కార్ కొలువు దీరింది.. పదేళ్లుగా పదవుల కోసం ఎదురుచూస్తున్న కాంగ్రెస్ నేతలు ఇక నామినేటెడ్ పోస్టుల కోసం పరుగులు మొదలు పెట్టారు. గత బీఆర్ఎస్ సర్కార్‌లో కార్పోరేషన్ చైర్మన్లుగా అత్యధికంగా ఓరుగల్లు వాసులు దక్కించుకోగా, ఇదే తరహాలో రేవంత్ రెడ్డి సర్కార్ లోనూ వరంగల్‌కు ప్రాధాన్యత ఉంటుందని ఆరాటపడుతున్నారు. లోకల్ ఎమ్మెల్యేలు, మంత్రులతో పాటు, రాష్ట్రస్థాయిలో తమకున్న పరిచాయాలతో ఆశావాహులు తెగ పావులు కదుపుతున్నారురాష్ట్ర రాజకీయాల్లో ఓరుగల్లుకు ఎప్పుడూ ప్రత్యేక స్థానమే.. ఉమ్మడి రాష్ట్రం నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వరకూ ఇదే సీన్ కొనసాగుతూ వస్తోంది. ఉద్యమాల నుంచి రాజకీయాల వరకూ ఇక్కడ నేతలు రాష్ట్ర రాజకీయాల్లో కీ రోల్ గా మారుతున్నారు.



మిగతా 3 లో

## తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**-డిప్యూటీ సీఎం భట్టి కీ ప్రజాభవన్ కేటాయింపు..**


**టీ మీడియా, డిసెంబర్ 13, హైదరాబాద్ :**

రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క అధికారిక నివాసంగా ప్రజా భవన్‌ను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. అయితే, గురువారం మధ్యాహ్నం భట్టి విక్రమార్క కుటుంబ సమేతంగా ప్రజా భవన్‌లోకి అడుగుపెట్టనున్నారు..కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు.. జ్యోతిబా పూలే ప్రజాభవన్.. ప్రగతి భవన్ గా ఉండేది.. మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు అధికారిక నివాసం, క్యాంపు కార్యాలయంగా ఉండేది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రగతి భవన్ దగ్గర కంచెను తొలగించడంతోపాటు.. పేరును మారుస్తూ నిర్ణయం తీసుకున్నారు. ప్రగతి భవన్ పేరును జ్యోతిబా పూలే ప్రజాభవన్ గా నామకరణం చేశారు. అక్కడే ప్రజావాణి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ క్రమంలో జ్యోతిబాపూలే ప్రజాభవన్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుకు కేటాయించారు.అయితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారిక నివాసానికి, క్యాంపు కార్యాలయానికి సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి సమాచారం లేదు.. రేవంత్ రెడ్డి తన నివాసం, క్యాంపు కార్యాలయానికి సంబంధించి ఇటీవల జూబ్లీహిల్స్‌లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ (ఎంసీఆర్‌హెచ్ఆర్‌డిఐ) ప్రాంగణాన్ని పరిశీలించారు. సిఎం క్యాంపు కార్యాలయంగా మార్చడానికి అవసరమైన మార్పులపై చర్చించినట్లు సమాచారం..క్యాంపు కార్యాలయానికి, నివాసానికి ఒకే స్థలాన్ని కేటాయించే సంప్రదాయాన్ని తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఇప్పటివరకు కొనసాగిస్తూ వస్తుండగా.. రేవంత్ రెడ్డి మాత్రం దానికి ప్రత్యామ్నాయంగా వేరే భవనాన్ని పరిశీలిస్తున్నారు.

## పార్లమెంట్‌కే రక్షణ కల్పించని వారు ప్రజలను ఎలా రక్షిస్తారు ?

**ఎమ్మెల్యే హరీశ్ రావు**

**టీ మీడియా, డిసెంబర్ 13, మెదక్ :**



పార్లమెంటు కు రక్షణ లేకపోవడం దురదృష్టకరమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నర్సాపూర్ పట్టణంలో నిర్వహించిన బీఆర్ఎస్ కృతజ్ఞత సభలో పాల్గొని మాట్లాడారు. లోక్‌సభలో బుధవారం జీరో అవర్ జరుగుతుండగా విజిటర్స్ గ్యాలరీ నుంచి ఇద్దరు ఆగంతకులు కిందకు దూకి గ్యాస్‌ను వదలడంపై మంత్రి స్పందించారు. పార్లమెంట్‌కే రక్షణ కల్పించని కేంద్ర ప్రభుత్వం ప్రజలను ఎలా రక్షిస్తారని ప్రశ్నించారు. దీనిపై విచారణ జరిపి భద్రత కట్టదితం చేయాలన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డిని గెలిపించినందుకు శిరస్సు వంచి వందనం చేస్తున్న. అధికారం కోల్పోవడం కేవలం స్పీడ్ బ్రేకర్ మాత్రమే. అంతిమంగా గమ్యం చేరేది బీఆర్ఎస్ పార్టీయేనని స్పష్టం చేశారు. కార్యకర్తలకు ఎప్పుడు అందు బాటులో ఉంటూ ఫోన్ చేస్తే గంటలోపే మీ ముందుంటానని హామీనిచ్చారు. బీఆర్ఎస్ హయాంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం . స్థానిక ఎన్నికల్లో కష్టపడి పని చేద్దామన్నారు. అధికార పార్టీ నాయకులు మానసికంగా ఇబ్బంది పెడతారు కార్యకర్తలు ధైర్యం కోల్పోవద్దన్నారు. రాబోయే రోజుల్లో ఎవరేంటో ప్రజలే గ్రహిస్తారు. పనితనం తప్పా పగతనం తెలియని వ్యక్తి కేసీఆర్ అని పేర్కొన్నారు. తప్పొప్పులను సవరించుకొని స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుదామన్ని వివరించారు. బీఆర్ఎస్ పార్టీకి ఒడిదుడుకులు సహజమే. కాంగ్రెస్ హామీల అమలు కోసం ప్రజల పక్షాన నిలబడతాం. కాంగ్రెస్ అభ్యర్థి సొంత మండలాల్లో బీఆర్ఎస్ పార్టీ అడ్డుకట్ట వేసింది. నర్సాపూర్లో పుకార్లను పటాపంచలు చేసి విజయం సాధించామన్నారు.

## ఛత్తీస్‌గఢ్ సీఎంగా విష్ణు డియో సాయ్ ప్రమాణస్వీకారం

**టీ మీడియా, డిసెంబర్ 13, రాయ్‌పూర్ :**



ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రిగా విష్ణు డియో సాయ్ బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. డిప్యూటీ సీఎంలుగా అరుణ్ సావో, విజయ్ శర్మ కూడా ప్రమాణం చేశారు. రాయ్‌పూర్‌లో జరిగిన ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ చీఫ్ జేపీ నడ్డా, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, అసోం సీఎం హిమంత బిస్వా శర్మ, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ భగేల్‌తో పాటు పలువురు నాయకులు హాజరయ్యారు. విష్ణు డియో సాయ్ గతంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. అంతేగాక ప్రధాని నరేంద్రమోదీ తొలి క్యాబినెట్‌లో కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. కాగా, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఇటీవల ఛత్తీస్‌గఢ్ అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరిగాయి. మొత్తం 90 స్థానాలకుగాను నవంబర్ 7, 17 తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించారు. డిసెంబర్ 3న ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. బీజేపీ 54 స్థానాల్లో గెలిచి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ 35 స్థానాలకే పరిమితమై అధికారాన్ని కోల్పోయింది.

## స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ ఏకగ్రీవం

**టీ మీడియా, డిసెంబర్ 13,హైదరాబాద్ :**



తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఎన్నిక ఏకగ్రీవమైంది. స్పీకర్ పదవికి ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడంతో.. ఆ ఎన్నిక ఏకగ్రీవమైంది. ఈ విషయాన్ని రేపు శాసనసభలో ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ అధికారికంగా ప్రకటించనున్నారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పదవికి వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ నామినేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ప్రసాద్ కుమార్ పేరును ప్రతిపాదిస్తూ ఎమ్మెల్యే కేటీఆర్ నామినేషన్‌పై సంతకం చేశారు. నామినేషన్ కాపీని అసెంబ్లీ కార్యదర్శికి అందజేశారు. నామినేషన్ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు కేటీఆర్, కూనంనేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు. కాగా, స్పీకర్ ఎన్నిక ఏకగ్రీవానికి సహకరించాలని ఇప్పటికే రాష్ట్ర శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు బీఆర్ఎస్ పార్టీ అధినేత , పార్టీ శాసన సభానేత కేసీఆర్‌ను కోరడం, వారు సమ్మతించటం మరోవైపు ఎంఐఎం నేత పార్టీ సైతం మద్దతు ఇస్తున్న నేపథ్యంలో స్పీకర్ ఎన్నిక ఏకగ్రీవం అయింది.

## మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా మోహన్ యాదవ్ ప్రమాణం

**టీ మీడియా, డిసెంబర్ 13, మధ్యప్రదేశ్ :**

మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరింది. ఆ రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా మోహన్ యాదవ్ బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాజధాని భోపాల్‌లో గవర్నర్ మంగుభాయ్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఇదే కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రులుగా రేవా నియోజకవర్గ ఎమ్మెల్యే రాజేంద్ర శుక్లా, మాజీ మంత్రి జగదీశ్ దేవరా ప్రమాణం చేశారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు, కీలక నేతలు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారానికి ముందు భోపాల్‌లోని ఓ ఆలయంలో పూజలు నిర్వహించారు మోహన్ యాదవ్?. ఆ తర్వాత బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి వెళ్లి పండిత్? దీన్?దయాళ్?ఉపాధ్యాయ్?, శ్యామా ప్రసాద్?ముఖర్జీ చిత్రపటాలకు నివాళులు అర్పించారు.



## ఆధార్ ఉచిత అప్ డేట్ గడువు పొడగింపు

**టీ మీడియా, డిసెంబర్ 12, న్యూఢిల్లీ :**
ఆధార్ వివరాలు ఉచితంగా అప్ డేట్ చేసుకునేందుకు కేంద్రం మరోసారి గడువు పొడిగించింది. గతంలో పొడిగించిన గడువు ఈ డిసెంబరు 14తో ముగియనుంది. తాజాగా గడువు పొడిగించిన మేరకు 2024 మార్చి 14 వరకు ఆధార్ అప్ డేట్ ఉచితం కానుంది. గడువు ముగిసిన తర్వాత ఆధార్ వివరాలు అప్ డేట్ చేసుకోవాలంటే రుసుం చెల్లించాల్సి ఉంటుంది. ఆధార్ కార్డు పొంది పదేళ్లు పూర్తయితే%ూ% తప్పనిసరిగా తమ డెమొగ్రాఫిక్ వివరాలు అప్ డేట్ చేసుకోవాలని కేంద్రం చెబుతోంది. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికారక సంస్థ (యూఐడీఏఐ) నిబంధనల మేరకు తాజా ఐడీ కార్డు (రేషన్ కార్డు/ఓటరు కార్డు/పాస్ పోర్టు/కిసాన్ ఫొటో పాస్ బుక్/టీసీ/ మార్కుల జాబితా/పాన్/ఈ-పాన్/డ్రైవింగ్ లైసెన్స్)తో చిరునామా వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. ఇవే కాకుండా కరెంటు బిల్లులు, టెలిఫోన్ బిల్లులు, వాటర్, గ్యాస్ బిల్లులను కూడా చిరునామా ధ్రువీకరణ కోసం సమర్పించవచ్చని యూఐడీఏఐ చెబుతోంది. అయితే ఈ బిల్లులు ఇటీవల మూడు నెలల్లోపు చెల్లించినవి అయ్యుండాలి.

## టీకాలు రక్షణ కవచాలు

**టీ మీడియా, డిసెంబర్ 13, మహానంది:**
అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఏడాదిన్నర వరకు చిన్నారులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయాలని తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యం పి హెచ్ ఈ ఓ హుషేన్ రెడ్డి అన్నారు. మహానంది మండలలోని చెంచు గూడెంలో బుధవారం ఆరోగ్య కార్యకర్త హేమ బాలింతలకు, చిన్న పిల్లలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ శారద, ఆశ కార్యకర్త వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్‌పై ఉగ్రదాడికి 22 ఏళ్లు..


**- అమరులకు నివాళులర్పించిన నేతలు**




**టీ మీడియా, డిసెంబర్ 13, న్యూఢిల్లీ**
: పార్లమెంట్ భవనంపై ఉగ్రవాదులు దాడి జరిపి సరిగ్గా 22 ఏళ్లు పూర్తైంది. 2001 డిసెంబ్ 13వ తేదీకి ఢిల్లీలోని పార్లమెంట్ భవనంపై ఉగ్రదాడి జరిగిన విషయం తెలిసిందే. ఆ దాడిలో మరణించిన జవాన్లకు పలువురు నేతలు నివాళులర్పించారు. రాజ్యసభ చైర్మన్, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్, ప్రధాని మోదీ, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా పార్లమెంట్ ఆవరణలో అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మరణించిన జవాన్ల కుటుంబ సభ్యులను పరామర్శించారు. మరోవైపు కేంద్ర మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ, కాంగ్రెస్ ఎంపీ అధిర్ రంజన్ చౌదరి, టీఎంసీ ఎంపీ డెరెక్ ఓబ్రెయిన్ ఇతర నేతలు జవాన్లకు నివాళులర్పించారు.

## లోక్‌సభ ఘటన తీవ్ర భద్రతా వైఫల్యమే

**కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం**



**టీ మీడియా, డిసెంబర్ 13, న్యూఢిల్లీ :**
లోక్‌సభలో భద్రతా వైఫల్యం కలకలం రేపింది. పార్లమెంట్‌పై దాడి జరిగి బుధవారం నాటికి సరిగ్గా 22 ఏండ్లు కాగా, ఇదే రోజు ఇద్దరు ఆగంతకులు పబ్లిక్ గ్యాలరీ నుంచి దూకడం దుమారం రేపింది. సభలో పసుపు రంగు గ్యాస్‌ను ఆగంతకులు వదలడంతో గందరగోళం నెలకొంది. జీరో అవర్‌లో ఈ ఘటన జరగ్గా వెంటనే స్పీకర్ సభను వాయిదా వేశారు. కాగా ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం స్పందించారు. సభ జరుగుతుండగా అనూహ్యంగా 20 ఏండ్ల వయసున్న ఇద్దరు వ్యక్తులు విజిటర్స్ గ్యాలరీ నుంచి సభలోకి దూకి పసుపు రంగు గ్యాస్‌ను వదిలారని చెప్పారు. వారు కొన్ని నినాదాలు చేశారని, వారు వదిలిన గ్యాస్ విష వాయువు కావచ్చని, ఇది తీవ్ర భద్రతా వైఫల్యమని కార్తీ చిదంబరం పేర్కొన్నారు. 2001లో డిసెంబర్ 13న పార్లమెంట్‌పై దాడి జరగ్గా సరిగ్గా ఇదే రోజు ఈ ఘటన జరగడం గర్హనీయమని, ఇది ముమ్మాటికీ భద్రతా వైఫల్యమేనని కార్తీ చిదంబరం వ్యాఖ్యానించారు.

## కాంగ్రెస్ పాలకులకు ఇప్పుడుంటది అసలైన ఆట

**ఎమ్మెల్యే కేటీఆర్ కేటీఆర్**



**టీ మీడియా, డిసెంబర్ 13, హైదరాబాద్ :**
సాధ్యం కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ ఆరోపించారు. బుధవారం స్పీకర్‌గా ప్రసాద్ కుమార్ పేరును ప్రతిపాదిస్తూ కేటీఆర్ నామినేషన్‌పై సంతకం చేశారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏనాడు పద్దులపై చర్చ జరగలేదన్నారు. కాగ్ ప్రతి ఏడాది నివేదికలు ఇస్తుంది. ఏటా ఆడిట్ లెక్కలు తీస్తున్నారని చెప్పారు. మేం ఏటా పద్దులపై శ్వేత పత్రం విడుదల చేశామని గుర్తు చేశారు. లెక్కలు వేసుకొని హామీలు ఇస్తారా? హామీలు ఇచ్చి లెక్కలు వేసుకుంటారా? అని ప్రశ్నించారు. అలవి కానీ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పాలకులకు ఇప్పుడుంది అసలైన ఆట అన్నారు. రుణమాఫీపై రాహుల్ గాంధీ హామీనిచ్చారు. అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లో రుణమాఫీ చేస్తామన్నారు. తొలి కేబినెట్‌లోనే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధ, రుణమాఫీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రం అప్పుల కుప్ప చేశారని, రేపటి గవర్నర్ ప్రసంగంలో ఇదే పాత చింతకాయ పచ్చడి చెప్తారన్నారు. ఒక ఎమ్మెల్యే నియోజకవర్గంలో 45 వేల ఉద్యోగాలు ఇస్తామంటున్నారు. ఎలా ఇస్తారని అడిగితే సమాధానం చెప్పడం మాత్రం లేదన్నారు.

## గిరిజనుల భూములు కబ్జా చేశారంటూ

**-మాజీ మంత్రి మల్లారెడ్డిపై కేసు నమోదు**

**-47 ఎకరా రాత్రికి రాత్రే రిజిస్ట్రేష్ చేసుకున్నట్లు ఆరోపణ**



**టీ మీడియా, డిసెంబర్ 13,శామీర్‌పేట :** మాజీ మంత్రి, బీఆర్ఎస్ మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిపై భూకబ్జా కేసు నమోదయింది. తమ భూమిని ఆక్రమించారంటూ గిరిజనులు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేశారు. మేడ్చల్ జిల్లా మూడుచింతలపల్లి మండలంలోని కేశవపురంలో 47లు ఎకరాల గిరిజనుల భూమిని మల్లారెడ్డి కబ్జా చేశారని ఆరోపిస్తూ శామీర్‌పేట పోలీస్ స్టేషన్‌లో భిక్షపతి అనే వ్యక్తితో కలిసి పలువురు ఫిర్యాదు చేశారు. ఎన్నికల సమయంలో రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు. దీంతో ఫిర్యాదు స్వీకరించిన శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసి.. దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. మల్లారెడ్డిపై పోలీసులు నాలుగు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.

## 18న హైదరాబాద్‌కు రాష్ట్రపతి

**- ఏర్పాట్లను సమీక్షించిన సీఎస్**



**టీ మీడియా, డిసెంబర్ 13, హైదరాబాద్ :**
శీతాకాల విడిది నేపథ్యంలో ఈ నెల 18న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్‌కు రానున్నారు. ఐదు రోజుల పాటు ఆమె బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో బస చేయనున్నారు. ఆమె తిరిగి 23వ తేదీన ఢిల్లీకి వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి.. రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లపై సమీక్షించారు. ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకోని, తగిన ఏర్పాట్లు చేయాలని సీఎస్ సూచించారు. పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా తగు చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు సీఎస్. ఈ సమీక్షా సమావేశానికి డీజీపీ రవి గుప్తా, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్ శర్మ, జీఏడీ సెక్రటరీ శేషాద్రి, హెల్త్ సెక్రటరీ రిజ్వి, సీనియర్ పోలీసు అధికారులు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఎంపీ పదవికి రాజీనామా చేసిన కొత్తా ప్రభాకర్ రెడ్డి



**టీ మీడియా, డిసెంబర్ 13, హైదరాబాద్ :**
దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన కొత్తా ప్రభాకర్ రెడ్డి బుధవారం మెదక్ పార్లమెంట్ స్థానానికి రాజీనామా చేశారు. ఈ మేరకు న్యూఢిల్లీలో పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు నామ నాగేశ్వరరావు నేతృత్వంలో బుధవారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలసి రాజీనామా లేఖను అందజేశారు. రాజీనామాకు గల కారణాలను స్పీకర్‌కు వివరించారు. ఈ సందర్భంగా పార్టీ ఎంపీలు శాలువా, పుష్పగుచ్ఛంతో స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా సత్కరించారు. స్పీకర్‌ను కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు బీబీ పాటిల్, మన్నె శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

# అప్పుడు వాజ్ పేయ్ హయాంలో ఇప్పుడు మోడీ ప్రభుత్వంలో

**టీ మీడియా, డిసెంబర్ 13, ఢిల్లీ :**
పాత పార్లమెంట్ భవనంపై ఉగ్రదాడి జరిగి 22 ఏళ్లు పూర్తయింది. వాజ్ పేయ్ ప్రధానిగా ఉన్న సమయంలో 2001 డిసెంబర్ 13వ తేదిన జరిగింది.. ఆ సంఘటన జరిగి సరిగ్గా 22 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా మోడీ ప్రభుత్వంలో ఈ దాడి జరగడం సంచలనం సృష్టించింది.

**22 ఏళ్ల క్రితం ఏం జరిగింది..**
22 సంవత్సరాల క్రితం కూడా ఇదే రోజున పార్లమెంట్ పై దాడి జరిగింది. యావత్ దేశాన్ని కదిలించిన భయంకరమైన ఉగ్రదాడిని చూసింది. 2001 డిసెంబరు 13న జరిగిన ఆనాటి భయానక ఘటన ఇప్పటికీ దేశ ప్రజల మదిలో మెదులుతూనే ఉంది. అదే రోజు మళ్లీ నేడు పార్లమెట్ లో గ్యాస్ దాడి కలకలం రేపుతోంది. పాకిస్థాన్‌కు చెందిన ఉగ్రవాద సంస్థలైన లష్కరే తోయిబా (ఎల్ఈటీ), జైషే మహ్మద్ (జేఈఎం)లకు చెందిన ఐదుగురు ఉగ్రవాదులు హోం మంత్రిత్వ శాఖ, పార్లమెంట్‌కు చెందిన నకిలీ పత్రాలతో చొరబడ్డారు. ఎకె 47 రైఫిళ్లు, గ్రెనేడ్ లాంచర్లు, పిస్టల్స్,



గ్రెనేడ్‌లతో ఉగ్రవాదులు పార్లమెంటు ప్రాంగణం చుట్టూ మోహరించిన భద్రతా వలయాలను ఛేదించారు. వారు కారును లోపలికి నడిపించగా, సిబ్బందిలో ఒకరైన కానిస్టేబుల్ కమలేష్ కుమారి యాదవ్‌కు వారి కదలికపై అనుమానం వచ్చింది. అయితే ఉగ్రవాదులు యాదవ్‌పై కాల్పులు జరిపారు. దాదాపు 11 సార్లు కాల్పులు జరిపారు. . యాదవ్‌ను హతమార్చిన తర్వాత ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరుపుతూ ముందుకు సాగారు. దాదాపు 30 నిమిషాల పాటు జరిగిన ఈ భయానక ఘటనలో మొత్తం తొమ్మిది మంది మృతి చెందగా, 18 మంది గాయపడ్డారు.
మొత్తం ఐదుగురు ఉగ్రవాదులను కూడా భవనం బయటే మట్టుబెట్టారు. దేశ రాజధానిలో ఉగ్రవాదం, వ్యవస్థీకృత నేరాలు, ఇతర తీవ్రమైన నేరాలను నిరోధించడం, గుర్తించడం, దర్యాప్తు చేయడం కోసం 1986లో ఏర్పాటైన ఢిల్లీ పోలీస్ యాంటీ టెర్రర్ యూనిట్ స్పెషల్ సెల్ దర్యాప్తు బాధ్యతలు చేపట్టింది. 22 ఏళ్ల నాటి ఉగ్రదాడి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ నేడు పార్లమెంట్‌లో లో చర్చ సాగుతున్న తరుణంలో మరోసారి ఇలా గ్యాస్ దాడి జరగడం సంచలనంగా మారింది.

# ఇందిరమ్మ ఇళ్లు, రైతుబంధుపై కార్యాచరణ

**-హామీల అమలుపై మంత్రుల కసరత్తు**

**త్వరలోనే కీలక నిర్ణయం**

**టీ మీడియా, డిసెంబర్ 13,హైదరాబాద్ :**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అనేక శాఖలపై సమీక్షలు నిర్వహిస్తోంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన వివిధ శాఖలకు సంబంధించిన మంత్రులు హామీల అమలుపై కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే ఆరు గ్యారెంటీలలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించింది ప్రభుత్వం. అలాగే రైతులకు ఉచిత కరెంట్ లో భాగంగా విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షలు నిర్వహించింది. ఇక రేషన్, వ్యవసాయం, టీఎస్పీఎస్సీ ఇలా అన్ని అంశాలపై పట్టు సారిస్తోంది. అందులో భాగంగానే ఆరు గ్యారెంటీలలో భాగంగా ఇందిరమ్మ ఇల్లు పథకంపై ఫోకస్ చేసింది. పేదలకు ఇళ్ల కేటాయింపుపై ప్రత్యేక కార్యాచరణ రూపొందించనుంది. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఇచ్చేలా గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించి 3, 4 నమూనాలను సిద్ధం




చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు.
ప్రస్తుతం రోడ్లు, భవనాల శాఖలోనే భాగంగా ఉంది గృహనిర్మాణ శాఖ. దీనిని పునరుద్ధరించాలని ఆదేశాలు జారీ చేశారు. అవసరమైన సిబ్బందిని ఇతర శాఖల నుంచి సమన్వయం చేసుకొని పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. అప్పటి కల్లా పూర్తి స్థాయి ఆచరణాత్మక నిర్ణయాలతో, సరికొత్త నిర్మాణానికి సంబంధించిన నమూనాలతో సిద్ధంగా ఉండాలని అధికారులకు తెలిపారు. సీఎం సమీక్ష తరువాత నిర్మాణాలకు సంబంధించిన విధి విధానాలు ఖరారు చేస్తామని స్పష్టం చేశారు.అలాగే ఆరు గ్యారెంటీలలో రైతులకు సంబంధించిన రైతు బంధు పంపిణీ మరో ముఖ్యమైన అంశంగా చెప్పాలి. మన్నటి వరకూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్న కారణంగా రైతు బంధు పంపిణీకి అంతరాయం కలిగిన విషయం మనకు తెలిసిందే. అయితే సోమవారం నుంచి రైతు బంధు పంపిణీ నిధులను లబ్ధిదారుల ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తోంది. ఇందులో భాగంగానే ముందుగా ఎకరాలోపు భూమి ఉన్న రైతులకు నగదు జమ చేస్తోంది. దీంతో 22 లక్షల మంది రైతుల అకౌంట్లలో రూ.640 కోట్ల రూపాయలు జమ అయినట్లు తెలిపారు అధికారులు. అయితే రైతు బంధు లబ్ధిని పెంచుతామని హామీ ఇచ్చినప్పటికీ సరైన మార్గదర్శకాలు అమలు కానందున పాత పద్ధతిలోనే జమ చేశారు. కొత్త విధానానికి సంబంధించిన సర్క్యులర్ వచ్చిన తరువాత పూర్తి స్థాయిలో నగదు జమ చేస్తామని చెబుతున్నారు.

## సుహాసినిని టిడిపి రాష్ట్ర అధ్యక్షురాలిగా నియమించాలి

**- రేపన లక్ష్మణ్ తెలుగు యువత నాయకులు**


**టీ మీడియా, డిసెంబర్ 13, జవహర్ నగర్ :**
తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నందమూరి సుహాసినిని నియమిస్తే పార్టీ కి పూర్వ వైబవం ఎంతో బలోపేతం అవుతుందని తెలుగు యువత నాయకులు రేషన్ లక్ష్మన్ అన్నారు. ఈ మేరకు ఆయన నందమూరి సుహాసినిని కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆయన జవహర్ నగర్ లో మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం పార్టీకి ఎంతో బలం ఉందని, నాయకులు ఇతర పార్టీలకు వెళ్లిన కార్యకర్తలు టిడిపిలోనే ఉన్నారని గుర్తు చేశారు.ప్రస్తుత తరుణంలో తెలంగాణలో పార్టీ బలోపేతం కావాలంటే నందమూరి వంశానికి చెందిన సుహాసిని రాష్ట్ర అధ్యక్షురాలుగా నియమించాలని ఆయన పార్టీ నేతలను కోరారు. నందమూరి వంశం పట్ల కార్యకర్తలకు పూర్తి విశ్వాసం ఉందని, నాయకురాలు నందమూరి సుహాసినిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న తెలుగు యువత నాయకుడు లక్ష్మణ్ కార్యకర్తలకు అండగా ఉండే సుహాసిని వల్ల ఎల్లప్పుడు రానున్న ఎన్నికల్లో పార్టీ మెరుగైన స్థానాలను కైవసం చేసుకుంటుందన్నారు. జాతీయ



అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కార్యకర్తల అభీష్టం మేరకు సుహా సిని అధ్యక్షులుగా నియమించాలని లక్ష్మణ్ విజ్ఞప్తి చేశారు.

## మహానందీశ్వరుని హుండీ ఆదాయం రూ.59,34 లక్షలు

**ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి**



**టీ మీడియా, డిసెంబర్ 13, మహానంది:**
మహానంది క్షేత్రంలో బుధవారం హుండీ లెక్కింపు నిర్వహించగా దేవస్థానానికి రూ.59,34,123 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ప్రధాన ఆలయాల్లో భక్తులు 43 రోజులపాటు సమర్పించిన హుండీ కానుకలను ఆలయ ప్రాంగణంలోని అభిషేక మండపంలో సిబ్బందితో లెక్కించామన్నారు. ఇందులో స్వామి, అమ్మవారి ఆలయాలలోని హుండీలతో పాటు ఇతర హుండీలను లెక్కింపు నిర్వహించగా రూ.59,34,123 లక్షలు వచ్చిందని అన్నారు. ఆలయాల ద్వారా రూ.58,355,72 అన్న ప్రసాదం హుండీ ద్వారా రూ.69,050 గోసంరక్షణ ద్వారా రూ.29,501వేలు, యూఎస్ఏ 50 ఒక డాలర్ వచ్చినట్లు ఈవో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖా తరుపున నంద్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ శశికుమార్, ఆలయ ఏఈఓ మధు, ధర్మకర్తల మండలి సభ్యులు మల్లికార్జున రావు,పర్యవేక్షకులు ఓ వేంకటేశ్వరుడు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు బి నాగ భూషణం, చంద్రశేఖర్ రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది, ఏజెన్సీ వర్కర్స్, పలు గ్రామముల నుండి విచ్చేసిన భ్రమరాంబిక సేవా సమితి సేవకులు, శ్రీ తిరుమల బాలాజీ సేవా సమితి సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ త్వరగా కోలుకోవాలి.



**-పరామర్శించిన హీరో నాగార్జున**

**టీ మీడియా, డిసెంబర్ 13,సోమాజిగూడ:**
తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కే. చంద్ర శేఖర రావు క్రమంగా కోలుకుంటున్నారు. సోమాజిగూడ లోని యశోదా ఆస్పత్రిలో హిప్ రిప్లేస్‌మెంట్ సర్జరీ చేయించుకున్న ఆయన ఆరోగ్య పరిస్థితి క్రమంగా మెరగవుతోంది. కేసీఆర్ త్వరగా కోలుకోవాలని మళ్లీ ఆయనను ప్రజాక్షేత్రంలో చూడాలని అందరూ కోరుకుంటున్నారు. ఈనేపథ్యంలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు, మెగాస్టార్ చిరంజీవి, తెలంగాణ బీఎస్పీ చీఫ్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ తదితర సినీ, రాజకీయ ప్రముఖులు కేసీఆర్‌ను స్వయంగా కలిసి పరామర్శించారు. తాజాగా టాలీవుడ్ నటుడు అక్కినేని నాగార్జున బీఆర్ఎస్ అధినేతను కలిశారు. తన సోదరుడు నిర్మాత అక్కినేని వెంకట్‌తో కలిసి యశోధా ఆస్పత్రికి వెళ్లి కేసీఆర్‌ను పరామర్శించారు. కేసీఆర్ గారిని ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అలాగే మాజీ మంత్రులు కేటీఆర్, శ్రీనివాస్ గౌడ్‌లతో కాసేపు ముచ్చటించారు. అంతకు ముందు వ్యవసాయ శాఖ, సహకార శాఖా మత్రి తుమ్మల నాగేశ్వర రావు కేసీఆర్‌ను పరామర్శించారు. ఆయనను పలకరించి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.



## పార్లమెంట్ నమూనాలో అసెంబ్లీ

**-సీఎం రేవంత్ రెడ్డి**

**టీ మీడియా, డిసెంబర్ 13,హైదరాబాద్ :**
తెలంగాణ అసెంబ్లీ%ూ% పార్లమెంట్ నమూనాలో ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం అన్నారు. ఈ రోజు అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన నడుస్తూ మొత్తం పరిశీలించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, మాజీ మంత్రి కేటీఆర్, అధికారులు తదితరులతో కలిసి అసెంబ్లీ ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ%ూ% శాసన సభ, శాసన మండలి ఒకేచోట ఉండేలా చూస్తామన్నారు. శాసనసభ, మండలి మినహా మరే ఇతర భవనాలు అసెంబ్లీ ప్రాంగణంలో ఉండవని స్పష్టం చేశారు. ఇప్పుడు ఇక్కడ ఉన్న చెట్లను తొలగించకుండా మరింత గ్రీనరీని పెంచవలసి ఉందన్నారు. అసెంబ్లీకి కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. రైల్వే గేట్‌కు ఆనుకొని ఉన్న ప్రహరీ గోడ ఎత్తు పెంచవలసి ఉందన్నారు. సభ్యులు ఉదయం పూట వాకింగ్ చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించినట్లు వెల్లడించారు.

## సింగరేణిని రక్షించుకోవాలంటే.. భక్షించే సంఘాలను తరిమి కొట్టాలి



**టీ మీడియా, డిసెంబర్ 13, రామకృష్ణాపూర్ :**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్, సిహెచ్ పి లో బుధవారం ఫిట్ సెక్రెటరీ హరి రామకృష్ణ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఆర్కేపీ బ్రాంచ్ సెక్రెటరీ ఆంజనేయులు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సింగరేణి లో రాజకీయ జోక్యం పెరిగిందని, కార్మికులకు హక్కులు లేకుండా చేస్తున్నారని,సింగరేణిలో ప్రైవేటీకరణను పెంచారని, సింగరేణికి రావలసిన బకాయిలు 29 వేల కోట్ల రూపాయలు వసూలు చేయకుండా చోద్యం చూస్తున్నారని అన్నారు.సింగరేణి మళ్లీ బి ఐ ఎఫ్ ఆర్ లోకి పోయే ప్రమాదం ఉందని, సింగరేణిని రక్షించుకోవాలంటే భక్షించే సంఘాలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.సింగరేణి సమస్యలు తీరాలంటే చుక్క గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.కార్మికుల సమస్యల మీద ఏనాడు పట్టింపు లేని సంఘాలు వస్తాయి,పోతాయి కానీ ఏఐటీయూసీ యూనియన్ ఎప్పుడు కార్మికుల పక్షాన ఉండి హక్కుల కోసం పోరాడుతూనే ఉంటుందని అన్నారు.కావున కార్మికులందరూ తప్పకుండా చుక్క గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ లింగయ్య, ఫిట్ సెక్రటరీలు సంపత్,నరేంద్ర భట్టు, పాల్గొన్నారు.



## ఆమెరికా అమ్మాయితో షర్మిళ కుమారుడు ప్రేమ

**-పెళ్లికి ఇరు కుటుంబాలు అంగీకారం**

**-త్వరలో పెళ్లి బాజాలు**

**టీ మీడియా, డిసెంబర్ 13,హైదరాబాద్**
:వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇంట్లో పెళ్లి బాజాలు మోగబోతున్నాయి. షర్మిల కుమారుడు రాజారెడ్డి త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతున్నట్లు కనిపిస్తోంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియా వేదిక చర్చ జరుగుతోంది. రాజారెడ్డి చేసుకోబోయే అమ్మాయితో కలిసి ఉన్న ఫొటో ఒకటి నెట్టింట తెగ హల్‌చల్ చేస్తోంది. ఇద్దరూ కొంతకాలం నుంచి ప్రేమించుకుంటున్నారని, పెళ్లికి ఇరు కుటుంబాలు సైతం ఒప్పుకున్నట్లు టాక్ వినిపిస్తోంది.అమెరికాలో స్థిరపడ్డ అట్లూరి శ్రీనివాస్, అట్లూరి మాధవి దంపతుల కు%ూ

## కోమటిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత



**టీ మీడియా, డిసెంబర్ 13,హైదరాబాద్**
:మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవిత పరామర్శించారు. కొన్ని రోజులుగా గొంతు నొప్పితో బాధపడుతున్న కోమటిరెడ్డి... ఢిల్లీ నుంచి రాగానే సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చేరారు. మంత్రికి వైద్య పరీక్షలు చేసిన వైద్యులు.. రెండు రోజులు ఆసుపత్రిలోనే ఉండాలని సూచించారు. దీంతో ఆయన యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రిలో ఆయనను పలువురు రాజకీయ నాయకులు పరామర్శిస్తున్నారు. మధ్యాహ్నం కవిత ఆయనను పరామర్శించారు. కోమటిరెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మంత్రి త్వరగా కోలుకోవాలని కవిత ఆకాంక్షించారు. అంతకుముందు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆసుపత్రికి వచ్చి కోమటిరెడ్డిని పరామర్శించారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కూడా పరామర్శించారు.



## అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనాలు పెంచాలి

**అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలి**

**టీ మీడియా, డిసెంబర్ 13, మహానంది:**
రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ వర్కర్లకు కనీస వేతనాలు పెంచాలని మహానంది అంగన్వాడీ టీచర్ ఫాతిమా మేరి రాణి పేర్కొన్నారు. బుధవారం మహానందిలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సిఐటియు ఆధ్వర్యంలో రెండవ రోజు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ వర్కర్లు ఎదుర్కుంటున్న సమస్యలను పరిష్కరించాలని,సుప్రీంకోర్టు తీర్పు అమలు ప్రకారం గ్రాడ్యుటి అమలు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం వేతనాలు పెంచాలని,అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలని, ప్రమోషన్ లో రాజకీయ జోక్యం అరికట్టాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ ఇవ్వాలన్నారు.యాప్లు రద్దు చేయాలని, పదవీ విరమణ తర్వాత పింఛన్లు అందజేయాలని, బీమా సౌకర్యం కల్పించాలని, గ్యాస్ బిల్లులు సమయానికి అందజేయాలని, వంట పాత్రలు,నాణ్యమైన కూరగాయలు, బియ్యాన్ని మరియు తదితర ఆహార పదార్థాలను అందించాలని, టి ఏ లు డి ఏ లు ఇవ్వాలని, కనీస వేతనం 26,000 పెంచాలని, సూపర్వైజర్ పోస్టులు అర్హులైన వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు ఫాతిమా , సరస్వతి,పుష్పకల, మరియమ్మ,షాహిన్, సావిత్రి, విజయ, ఉమా మహేశ్వరి, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.






## వాహనదారులకు పోలీసుల హెచ్చరిక

**టీ మీడియా, డిసెంబర్ 13, రామకృష్ణాపూర్ :**
క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుధవారం రాజీవ్ చౌక్ ఏరియాలో వాహనాదారులను ఉద్దేశించి ఎస్సై వాహనాదారులు సరైన పత్రములు కలిగి ఉండాలని,చిన్నపిల్లలకు వాహనములు ఇవ్వరాదని, మోటార్ సైకిల్ నడుపు వాహన దారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని, మద్యం తాగి వాహనములు నడపరాదని, వేగం కు మించి వాహనాలు నడపరాదు అని ,అత్యవసర సమయంలో డయల్ 100 ను ఉపయోగించుకోవాలని మీ ఏరియాలో ఎవరైనా అనుమానిత వ్యక్తులు తిరిగినచో పోలీసువారికి తెలియజేయాలని ఎస్సై జి. రాజశేఖర్



తెలిపారు.

## పోలింగ్ స్టేషన్ లను పరిశీలించిన తహసిల్దార్, ఎస్ఐ

**టీ మీడియా, డిసెంబర్ 13, మహానంది:**
రాష్ట్రంలో రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మహానంది మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న పోలింగ్ స్టేషన్లను తహసిల్దార్ జనార్దన్ శెట్టి, ఎస్ఐ నాగేంద్రప్రసాద్ బుధవారం పరిశీలించారు. మహానంది మండలం ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల్లో వసతులను పరిశీలించి కొన్ని సూచనలు చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్ కు విధిగా పోలింగ్ స్టేషన్ నెంబరు గోడపై రాయడంతో పాటు విద్యుత్తు మరియు ఇతర మౌలిక సదుపాయాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి నివేదిక అందజేయనున్నట్లు తహసిల్దార్ జనార్ధన్ శెట్టి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట ఏఎస్ఐ రామకృష్ణ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## సిరి ఫౌండేషన్ సభ్యునికి ఆర్థిక సాయం అందజేత

**- జిఎస్ఆర్ ఫౌండేషన్, డా.రాజా రమేష్ మిత్రబృందం**

**టీ మీడియా, డిసెంబర్ 13, రామకృష్ణాపూర్ :**
సిరి ఫౌండేషన్ సభ్యులు నాజిమ్ 50 రోజుల బాబుకి లివర్ ఇన్ఫెక్షన్ సోకడంతో సిరి ఫౌండేషన్ అధ్యక్షుడు తిరుపతి ని సంప్రదించగా వారికి ఆర్థిక సహాయం నిమిత్తం జి ఎస్ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ రాజ రమేష్ విషయం తెలుసుకుని తన వంతుగా 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..జి ఎస్ ఆర్ ఫౌండేషన్ ద్వారా అనేక రకాల సేవ కార్యక్రమం చేశామని,జి ఎస్ ఆర్ ఫౌండేషన్ నిరంతరం సేవలందిస్తుందని,సేవ చేయడంలో ఎల్లప్పుడు ముందుంటుందని, రాజకీయాలకతీతంగా మ సేవలు ఎల్లప్పుడూ కొనసాగుతూనే ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిరి ఫౌండేషన్ అధ్యక్షులు తిరుపతి,కిరణ్,సంతోష్ కుమార్,మణికంఠ తదితర సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## కొత్తా ప్రభాకర్ రెడ్డి రాజీనామా

**టీ మీడియా, డిసెంబర్ 13, హైదరాబాద్ :** దుబ్బాక అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన కొత్తా ప్రభాకర్ రెడ్డి బుధవారం మెదక్ పార్లమెంట్ స్థానానికి రాజీనామా చేశారు. ఈ మేరకు న్యూఢిల్లీలో పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు నామ నాగేశ్వరరావు నేతృత్వంలో బుధవారం లోక్సభ స్పీకర్ ఓం బిర్లాను కలసి రాజీనామా లేఖను అందజేశారు. రాజీనామాకు గల కారణాలను స్పీకర్కు వివరించారు. ఈ సందర్భంగా పార్టీ ఎంపీలు శాలువా, పుష్పగుచ్ఛంతో స్పీకర్ను మర్యాదపూర్వకంగా సత్కరించారు. స్పీకర్ను కలిసిన వారిలో బీఆర్ఎస్ పార్టీ ఎంపీలు బీబీ పాటిల్, మన్నె శ్రీనివాస్రెడ్డి, తదితరులు ఉన్నారు.

# దాడి ఘటన బాధాకరం... దురదృష్టకరం

**బీజేపీ ఎంపీ నుంచే దుండగులు పాసులు**

**విలేకర్లతో బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత,ఎంపీ నామ**

**టీ మీడియా, డిసెంబర్ 13,న్యూఢిల్లీ:**
పార్లమెంట్ లో బుధవారం జరిగిన ఘటనపై కేంద్ర హెూంమంత్రి చేత తక్షణమే సమగ్ర ప్రకటన చేయించాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం న్యూఢిల్లీలో లోక్ సభ స్పీకర్ ఓ%శీ% బిర్లా నేతృత్వంలో పార్లమెంట్ దుర్ఘటన పై చర్చించేందుకు జరిగిన ఆల్ పార్టీ మీటింగ్ లో పాల్గొన్న అనంతరం ఎంపీ నామ నాగేశ్వరరావు విలేకరులతో మాట్లాడారు. ఘటన పై సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలు పార్లమెంట్ ముందు%శీ%చాలని ఆల్ పార్టీ మీటింగ్ లో స్పీకర్ ను కోరినట్లు చెప్పారు. దాడులు జరిగే అవకాశం ఉందని గత కొంతకాలంగా పేపర్లలో వార్తలు వస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. భద్రతా వైఫల్యం కారణంగానే ఈ ఘటన జరిగినట్లు భావిస్తున్నామని చెప్పారు. సరిగ్గా 22 ఏళ్ల కిందట ఇదే రోజు పార్లమెంట్ బయట ఉగ్ర దాడి, జరిగి, పలువురు చనిపోయారని అన్నారు. అయితే ఇప్పుడు ఏకంగా పార్లమెంట్ లోపలే ఘటన




చోటు చేసుకుందని అన్నారు. విజిటింగ్ గ్యాలరీ తక్కువ ఎత్తులో ఉండడం వల్ల దుండగులు దూకి ఎంపీ ల మధ్యలోకి దూసుకొచ్చి, కలర్ స్మోక్ విడుదల చేశారని , ఆ సమయంలో తాను పార్లమెంట్ లోపలే ఉన్నానని అన్నారు. దుండగులకు బీజేపీ ఎంపీ పాసులు ఇచ్చినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని అన్నారు. ఏది ఏమైనా ఈ ఘటన జరగడం దేశ చరిత్రలో ప్రథమం అన్నారు. దీన్ని కేంద్రం ఎంతో సీరియస్ గా తీసుకొని , విచారించి, వాస్తవాలు ప్రజలముందు ఉంచాలని స్పీకర్ ను కోరామని చెప్పారు. భద్రతా పరమైన లోపాలు ఉన్నాయని, పోస్టులు కూడా చాలా ఖాళీగా ఉన్నాయని చెప్పారు. ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని అన్నారు. భద్రతా పరంగా , టెక్నాలజీ పరంగా ఎన్నో చర్యలు తీసుకోవాలని, ఎయిర్ పోర్ట్ లో మాదిరిగా బాడీ మొత్తం స్కాన్ చేసే మిషన్లను పార్లమెంట్ లో ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఎంపీ లు మీడియాతో అవినాభావ సంబంధాలు కలిగి ఉంటారు కనుక పార్లమెంట్ లో ప్రత్యేకించి, ఎక్కడో ఒక చోట మీడియాకు ఏర్పాట్లు చేయాలని నామ నాగేశ్వరరావు సూచించారు. ఏది ఏమైనా ఈ ఘటన చోటు చేసుకోవడం బాధాకరం, దురదృష్టకరమని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు.

## ధరణి పోర్టల్పై సమగ్ర నివేదిక ఇవ్వండి



**-సీఎం రేవంత్ రెడ్డి**

**టీ మీడియా, డిసెంబర్ 13,హైదరాబాద్:**
ధరణి పోర్టల్పై సమగ్ర నివేదిక ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అధికారులను ఆదేశించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్రెడ్డి, వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహలతో కలిసి బుధవారం సీఎం సచివాలయంలో ధరణి పై సమీక్షించారు. ధరణి పోర్టల్పై సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. భూముల సర్వే, డిజిటలైజేషన్, టైటిల్ గ్యారంటీ చట్టం తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.83 కోట్లు ఇచ్చిందన్న సీఎం.. ఆ నిధులు ఏమయ్యాయని అధికారులను ప్రశ్నించారు. నిషేధిత భూముల జాబితా, అసైన్డ్, పట్టా భూముల వివరాలు సహా మంత్రులు లేవనెత్తిన అన్ని అంశాలపై నివేదిక ఇవ్వాలని నవీన్ మిట్టల్ ను సీఎం ఆదేశించారు. భూముల డిజిటలైజేషన్ కోసం గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ సమస్యల నిలయంగా ఉందని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించినట్టు సమాచారం. ధరణిని రద్దు చేసి ఆ స్థానంలో భూమాత పోర్టల్ తీసుకొస్తామని ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఆ దిశగా ముఖ్యమంత్రి ఇతర మంత్రులతో కలిసి ధరణిపై దాదాపు 2గంటల పాటు సమీక్షించారు.

## లోక్ సభలో ఆగంతకులు

**మొదటిపేజీ తరువాయి**

మొదటిపేజీ తరువాయి

ఎమ్మెల్యేలు, భద్రతా సిబ్బంది వారిని అదుపులోకి తీసుకున్నారు. దీంతో సభను స్పీకర్ వాయిదా వేశారు. పార్లమెంటు ఎదుట నిరసన చేపట్టిన ఆందోళనకారులను కూడా అదుపులోకి తీసుకున్నట్లు ఢిల్లీ పోలీసులు తెలిపారు. వీరు ఎరుపు, పసుపు రంగు పొగలను వదిలి ఆందోళన చేపట్టినట్లు సమాచారం. వీరిలో ఒక మహిళ కూడా ఉన్నట్లు తెలిపారు.

**పూర్తిగా భద్రతా వైఫల్యమే ..**
ఈ ఘటనపై కాంగ్రెస్ ఎంపి అధిర్ రంజన్ చౌదరి స్పందించారు. సభలో జీరో అవర్ జరుగుతుండగా ఒక వ్యక్తి లోక్సభలోని బెంచీల మీద నుండి దూకారని, మరొకరు సందర్శకుల గ్యాలరీ నుండి ఓ రకమైన పొగను వదిలారని అన్నారు. ఈ ఘటనలో భద్రతా సిబ్బంది వైఫల్యం కనిపిస్తోందని అన్నారు. నేడు 2001లో పార్లమెంటు దాడి మృతుల వర్ధంతి జరుపుకుంటుండగా .. ఈ ఘటన చోటుచేసుకోవడం పూర్తిగా భద్రతా వైఫల్యమేనని వ్యాఖ్యానించారు. ఇదో భయంకరమైన ఘటన అని టిఎంసి ఎంపి సుదీప్ బందోపాధ్యాయ పేర్కొన్నారు.

## తిరుమల పోటు కార్మికులు మెరుపు సమ్మె

**- 30 వేల లడ్డుల ఉత్పత్తి నిలిచివేత**

**- ఏఈఓ శ్రీనివాస్ హామీతో తిరిగి విదుల్లోకి**

**టి మీడియా, డిసెంబర్ 13, తిరుమల :**
తిరుమల తిరుపతి దేవస్థానం లోని పోటు (లడ్డు తయారు )కార్మికులు బుధవారం ఏ బ్యాచ్ సిబ్బంది అక్షరం ఆకస్మికంగా సమ్మె కు దిగారు. ఉదయం 10 గంటలకు ప్రారంభం అయిన సమ్మె సుమారు 3 గంటల వరకు నడిచింది. 50 వేల లడ్డుల వరకు ఉత్పత్తి నిలిచిపోయింది. మొత్తం 550 మంది పోటు కార్మికులు ఉన్నారు. వారిలో విధుల్లో ఉన్న 250 మంది సమ్మెకు దిగటం తో హుటా హుటిన ఏఈఓ శ్రీనివాసరావు పలు దఫాలు చర్చలు జరిపి తిరిగి విధుల్లో కి వచ్చేటట్లు చేశారు. తిరుమల లో ప్రదర్శన లు, ర్యాలీలు నిషిద్దము. ఎటువంటి రాజకీయ ప్రమేయం లేకుండా కార్మికులు ఉదయం సమావేశం అయ్యి దీర్ఘ కాలిక సమస్య లు పై చర్చ చేసారు. ఉద్యోగ భద్రత లేకపోవడం, ఖాళీలు భర్తీ చేయకుండా ఉన్న వారిపై పని భారం పెంచడం. కార్మిక చట్టవిరుద్ధంగా అధిక గంటల పని, జీతాలు పెంపు లాంటి అనేక విషయాలు ఉన్నాయి. సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన హామీలు అమలు కాకపోవడం సమ్మెకు కారణం అనేది తెలుస్తుంది. ఏఈఓ



శ్రీనివాస్ మూల వేతనం 8 నుండి 10 వేలకు పెంపు, ద్వారా ఒక్కోకరికి 6 వేలు వరకు ప్రయోజనం, ఖాళీ లు భర్తీ లాంటి వి తక్షణమే అమలు కు హామీ ఇవ్వడం తో సమ్మె విరమించి నట్లు సమాచారం..



## టీకాలు రక్షణ కవచాలు

**టీ మీడియా, డిసెంబర్ 13, మహానంది:**
అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఏడాదిన్నర వరకు చిన్నారులకు సకాలంలో వ్యాధి నిరోధక టీకాలు వేయాలని తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యం పి హెచ్ ఈ ఓ హుషేన్ రెడ్డి అన్నారు. మహానంది మండలలోని చెంచు గూడెంలో బుధవారం ఆరోగ్య కార్యకర్త హేమ బాలింతలకు, చిన్న పిల్లలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో మహిళ పోలీస్ శారద, ఆశ కార్యకర్త వెంకటలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# నామినేటెడ్ పదవుల కోసం ఎదురుచూపులు..



**-సీఎం రేవంత్ ని ప్రసన్నం చేసుకునే పని లో లీడర్లు**

**టీ మీడియా, డిసెంబర్ 13, హైదరాబాద్ :**
రాష్ట్రంలో కొత్త సర్కార్ కొలువు దీరింది.. పదేళ్లుగా పదవుల కోసం ఎదురుచూస్తున్న కాంగ్రెస్ నేతలు ఇక నామినేటెడ్ పోస్టుల కోసం పరుగులు మొదలు పెట్టారు. గత బీఆర్ఎస్ సర్కార్లో కార్పొరేషన్ చైర్మన్లుగా అత్యధికంగా ఓరుగల్లు వాసులు దక్కించుకోగా, ఇదే తరహాలో రేవంత్ రెడ్డి సర్కార్ లోనూ వరంగల్కు ప్రాధాన్యత ఉంటుందని ఆరాటపడుతున్నారు. లోకల్ ఎమ్మెల్యేలు, మంత్రులతో పాటు, రాష్ట్రస్థాయిలో తమకున్న పరిచాయాలతో ఆశావాహులు తెగ పావులు కదుపుతున్నారురాష్ట్ర రాజకీయాల్లో ఓరుగల్లుకు ఎప్పుడూ ప్రత్యేక స్థానమే.. ఉమ్మడి రాష్ట్రం నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వరకూ ఇదే సీన్ కొనసాగుతూ వస్తోంది. ఉద్యమాల నుంచి రాజకీయాల వరకూ ఇక్కడ నేతలు రాష్ట్ర రాజకీయాల్లో కీ రోల్ గా మారుతున్నారు. తమకంటూ ఓ ప్రత్యేకతను చాటుకున్నారు. మొన్నటి సాధారణ ఎన్నికల్లోనూ వరంగల్ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ ప్రత్యేక మార్క్ సాధించింది.. 12 అసెంబ్లీ నియోజకవర్గాలకు 10 స్థానాలను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కైవసం చేసుకున్నారు.రేవంత్ రెడ్డి మంత్రి వర్గంలో ఇద్దరు మహిళా మంత్రులు ఉంటే ఆ ఇద్దరు ఓరుగల్లు ఆడబిడ్డలే కావడం విశేషం. వారికి కీలకమైన శాఖలు దక్కాయి. ఇదే తరహా కార్పొరేషన్ చైర్మన్ పోస్టులు దక్కుతాయని వరంగల్ కు చెందిన కాంగ్రెస్ లీడర్లు తెగ ఆరాటడుతున్నారు. మొన్నటి ఎన్నికల్లో టికెట్ దక్కని నేతలు, పోటీ చేసిన అభ్యర్థుల గెలుపులో కీలకంగా వ్యవహరించిన నేతలు, సీనియర్ కాంగ్రెస్ నేతలు ఒక్క ఛాన్స్ అంటున్నారు. ఎన్నో ఏళ్లుగా పార్టీకి సేవలందిస్తున్న లీడర్లు ఇప్పుడు తమ పార్టీ అధికారంలోకి రావడంతో ఇక పదవుల కోసం పరుగులు పెడుడుతున్నారు.

బీఆర్ఎస్ సర్కార్ లో ఎక్కువ మంది వరంగల్ నుంచి వివిధ కార్పోరేషన్ చైర్మన్ పదవులు దక్కాయి.. రాష్ట్రవికలాంగుల చైర్మన్ గా కే.యూ విద్యార్థి నేత వాసుదేవ రెడ్డి బాధ్యతలు నిర్వహించారు. రాష్ట్ర రైతు బంధు సమితి చైర్మన్గా డాక్టర్ తాడికొండ రాజయ్య, హస్తకలల అభివృద్ధి సంస్థ చైర్మన్ గా బొల్లం సంపత్ కుమార్, తెలంగాణ వాటర్ రిసోర్స్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ చైర్మన్ వి. ప్రకాశ్ రావు, రాష్ట్ర రైతు రుణ విముక్తి కార్పోరేషన్ చైర్మన్ గా నాగుర్ల వెంకటేశ్వర్లు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ చైర్మన్గా మెట్టు శ్రీనివాస్, ఆర్టీసీ చైర్మన్ గా ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి, తెలంగాణ రాష్ట్ర విద్య %--% సంక్షేమ, మౌలికవసతుల అభివృద్ధి సంస్థ చైర్మన్గా రావుల శ్రీధర్రెడ్డి కొనసాగారు.వీరందరి పదవులను రాష్ట్ర ప్రభుత్వం రద్దుచేసింది.. కేబినెట్ హెూదా కలిగిన పదవుల తో పాటు కుడా చైర్మన్, జిల్లా స్థాయి కార్పోరేషన్లు,మార్కెట్ కమిటీలు, దేవాలయాల కమిటీలు%ౌ%అనేక ఉన్నాయి. రాష్ట్ర స్థాయి కేబినెట్ హెూదా కలిపి కార్పోరేషన్ చైర్మన్ పదవుల కోసం ఇప్పుడు కాంగ్రెస్ లీడర్లు అనేక మంది పోటీ పడుతున్నారు.. వివిధ సమీకరణలతో ఒక్క ఛాన్స్ అంటున్నారుపార్టీకోసం శ్రమించిన వారు వేట ముమ్మరం చేశారు. వారిలో %ఉజ, దీజ, ూజ, ూ% సమీకరణలతో ప్రయత్నాలు ముమ్మరం చేశారు.. అలాంటి వారిలో మాజీ %మీూ% వేం నరేందర్ రెడ్డి, మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ %మీజ% రేసులో ఉన్నారు. సీనియర్ నాయకుడు %జుం% శ్రీనివాస్, బట్టి శ్రీనివాస్, అజీజ్ ఖాన్, ఇనగాల వెంకట్రామిరెడ్డి, నిమి%శీ%డ్ల శ్రీనివాస్, పైడాకుల అశోక్, బాదం ప్రవీణ్, మీసాల ప్రకాశ్, నల్గొండ రమేష్, జంగా రాఘవరెడ్డి, భరత్ చంద్రరాడెడ్డి, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి ఇలా చెప్పుకుంటూ పోతే పెద్ద లీస్టే తయారవుతుంది%ౌ%ఇప్పటికే ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల పై దృష్టిపెట్టింది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో నియమించిన 54 కార్పోషన్ చైర్మన్లను తొలిగించింది. దీంతో ఆశావాహులు తమ ప్రయత్నాలను మరింత ముమ్మరం చేశారు. రేవంత్ రెడ్డి సర్కార్ లోనూ వరంగల్ కు నామినేటేడ్ పోస్టుల్లో పెద్దపీట వేస్తారా..? .వరంగల్ జిల్లా వాసులకు ఎంత మందికి పోస్టులు దక్కుతాయే తెలియాలంటే మరికొంత కాలం వేచి ఉండాల్సిందే..!